


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 01, జనవరి 2025
పేజీలు: 04

# పాలకుర్తి నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి




పాలకుర్తి నియోజకవర్గం, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

**2025 నూతన సంవత్సరాన్ని** పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని తెలిపారు. 2025లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని కోరుకున్నారు.



# భావమేదైనా.. స్టేటస్‌లోనే..

- తీరు మారిన నూతన పలకరింపు
- క్షణాల్లో వాట్సాప్‌లో శుభాకాంక్షలు




పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-డిసెంబర్ 31:

కాలం మారింది.. మాటలు కరువయ్యాయి.. ఆధునికత కొత్త పుంతలు తొక్కుతోంది. టెక్నాలజీ అన్ని రంగాల్లో ఊహించని విధంగా కాలుమోపింది. నాడు మనోభావాలను వ్యక్తం చేయాలంటే డిజిటల్ ప్లాట్ఫాం అందుబాటులో ఉండేది కాదు. నేడు స్మార్ట్ఫోన్ల రాకతో ఆలోచనలు సైతం స్మార్టుగానే మరాయి. ఇంకేముంది అందివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించు కుంటున్నారు. క్షణాల్లో తమకు ఇష్టమున్నవారికి స్టేటస్ లోనే శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.

**నెలరోజుల పాటు సందడే సందడి..**

నూతన సంవత్సరం వచ్చిందంటే ఒకప్పుడు పోస్టు కార్డు సైజు గ్రీటింగ్స్, మిగతా 2లో..

# నూతన ఆంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనురాధ

2లో..



నేటి ఫోకస్ న్యూస్

బుధవారం 01, జనవరి 2025

# భావమేదైనా 'స్టేటస్'లోనే..




(మొదటిపేజీ తరువాయి..)

మ్యూజిక్ గ్రీటింగ్ కార్డులు సందడి చేసేవి. దేవుళ్లు, సీనరీస్, ఫ్లవర్స్, సినిమా హీరో బొమ్మలతో ఉండే కార్డుల వెనకాల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందమైన చేతిరాతతో రాసి నెలరోజులపాటు శుభాకాంక్షలు తెలిపేవారు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. గ్రీటింగ్ కార్డుల స్థానంలో వాట్సప్ మెసేజ్లు, మెయిల్స్, ఫొటో షేరింగ్స్ వచ్చి చేరాయి. స్మార్ట్ఫోన్ మార్కెట్కు వచ్చి చేరడంతో గ్రీటింగ్ కార్డులకు ఆదరణ తగ్గింది. ఎలాంటి సమాచారమైన ఎంతటి దూరమైనా సెకన్లలో చేరవేసే పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో గ్రీటింగ్ కార్డులు ఓ గుర్తుగానే మిగిలిపోతున్నాయి.

### క్షణాల్లోనే సమాచారం చేరుతుంది..



- సమాచారం ఏదైనా సామాజిక మాధ్యమం ద్వారా క్షణాల్లోనే చేరుతుంది. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. ఫోన్ ద్వారా సమాచారం వస్తుండడంతో ఎక్కువసేపు ఫోన్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ప్రభుత్వ పథకాలు జనోప యోగకరమైన పోస్టులు స్టేటస్లో పెట్టుతాం.

**- కొలుపుల గీత, (పంచాయతీ కార్యదర్శి, చిన్న వంగర)**



### గ్రీటింగ్ కార్డు ఓ తీయని జ్ఞాపకం

సెల్ ఫోన్ వాడకం పెరగడం తో గ్రీటింగ్స్ కార్డులకు ఆదర ణ తగ్గిపోయింది. మా చిన్నత నంలో క్రిస్మస్, నూతన సంవ త్సరం, సంక్రాంతి వేడుకలకు గ్రీటింగ్స్ కార్డులతో శుభాకాం క్షలు తెలుపుకునే వాళ్లం. నేడు ఆ జ్ఞాపకాలు తీపి గుర్తులుగా మిగిలి పోతున్నాయి.

**- నాగరబోయిన హేమలత, (పంచాయతీ కార్యదర్శి, ఉప్పరగూడెం)**

---

## నూతన ఆంబులెన్స్ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనురాధ

- సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబులెన్స్ ఏర్పాటు
- ట్రస్ట్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభం

**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 31:**

అచ్చంపేట నియోజకవర్గం ప్రజల యొక్క ఆరోగ్య బాగుండాలనే ఉద్దేశంతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్యంలో అనేక రకాల వైద్య సేవలు అందించిన అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ అమ్రాబాద్ మండలం మాజీ జడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ



పుట్టిన రోజు సందర్భంగా సిపిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు అంబులెన్స్కు ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సూపర్డెంట్ ప్రభు, డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

- అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ

**హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 31:**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణ తో పాటు ఆంధప్రదేశ్కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసు లకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷-లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

---

# రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

- విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల

**ఖమ్మం, (నేటి ఫోకస్న్యూస్)ం-డిసెంబర్ 31:**

రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసు కోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను



కేబినెట్లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

---

# కొండాపూర్ అపార్ట్మెంటులో అగ్నిప్రమాదం

- సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన ముప్పు

**హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 31:**

హైదరాబాద్లోని కొండాపూర్లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్మెంట్లోని 9వ అంతస్తులో ఉన్న లాట్లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ప్లాట్లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొండాపూర్లోని గేలక్సీ అపార్ట్మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# పవిత్రమైన పుణ్యక్షేత్ర ప్రాంతాలలో ముద్ధమన్న జన్మదిన వేడుకలు

### భద్రాద్రి రాముల వారి, సమ్మక్క సారక్క అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు
### హ్యాట్రిక్ కార్పొరేటర్స్ ముద్దం నరసింహ యాదవ్ కు శు భాకాంక్షల వెల్లువ



**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 31:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో, భద్రాచలంలోని భద్రాద్రి రాముల వారి సన్నిధిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు ముద్ధం నరసింహ యాదవ్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో చట్టసభల్లోకి వెళ్లి, పేదలకు పెద్ద నాయకుడిగా చట్టసభలలో వ్యవహరించాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు భద్రాద్రి రాముల వారిని, మేడారంలోని సమ్మక్క సారక్క అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శనం చేసుకొని, అక్కడే ముధం నరసింహ యాదవ్ తో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రం దగ్గర, పుట్టినరోజు వేడుకలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకుల, ఎం.ఎన్.వై యువసేన ఆధ్వర్యంలో, జన్మదిన వేడుకలను, ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి వెళ్లి దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింగరావు, చందు యాదవ్, మన్నే ఉదయ్ యాదవ్, మేకల హరినాథ్, మక్కల సత్యనారాయణ, ఆనంద్ యాదవ్, అంజయ్య యాదవ్, బుర్రి యాదగిరి, పోచయ్య, చారి, వాసు యాదవ్, జె. రాజు గౌడ్, పిట్ల రాజు ముదిరాజు, రాజు, శివ, పెంటయ్య, ముధం మహేష్ యాదవ్, శేఖర్ యాదవ్, నరసింహ, వెంకట్ యాదవ్, మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ముద్ధం నరసింహ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## సామాజిక కార్యక్రమాలకు చేయూత అందించాలి

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 31**

సామాజిక కార్యక్రమాలకు చేయూత అందించాలని సేవా తరుణి చాటర్ ప్రెసిడెంట్ డాక్టర్ శారద అన్నారు. సేవాతరుణి మండల అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి-శ్రీధర్ దంపతుల 25వ పెళ్లిరోజును పురస్కరించుకొని మంగళవారం మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామగ్రితో పాటు పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణితో కలసి శారద మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల పట్ల ఆందోళన చెందవద్దని సూచించారు. నిర్దేశించిన లక్ష్య సాధనపట్ల నిరంతర శ్రమ అవసరమని, సులవైన దారులు ఉండవని పేర్కొన్నారు. సెల్ఫోన్, టీవీలకు దూరంగా ఉండి పరీక్షలపైన దృష్టిని కేంద్రీకరిస్తే మంచి ఫలితాలు సాధ్యమన్నారు. ఎంత చదివిన నిజాయితీ, సంస్కారం లేకుంటే వాటికి విలువలు ఉండవని తెలిపారు. సంపాదించిన విజ్ఞానాన్ని సమాజాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఉపాధ్యాయులు చక్కని బోధన అందిస్తే విద్యార్థులు చదువుల్లో రాణించి ప్రయోజకులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలసదను సందర్శించిన న్యాయమూర్తి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 31**




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాలసదన్ ను అచ్చంపేట న్యాయమూర్తి ఉపాధ్యాయవిజయ్ కుమార్ మరియు న్యాయవాదులతో కలిసి సందర్శించారు. సూపర్డెంట్ భాగ్యమ్మ న్యాయమూర్తిని బాల సదన్ లోకి ఆహ్వానించి తమ బాల సదన్ యొక్క సమస్యల గురించి న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. న్యాయమూర్తి ఉపాధ్యాయ విజయ్ కుమార్ బాలసదన్ విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ పాదరక్షలు మరియు పండ్లు ఐస్ క్రీమ్ మొదలగునవి పంచుతూ ఒక్కొక్క విద్యార్థి పేరు అడిగిమరీ తెలుసుకున్నారు. విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు బాల సదన్ సూపర్డెంట్ భాగ్యమ్మను అభినందించారు. అలాగే ఇలాంటి మార్గదర్శకమైన కార్యక్రమాలు ఇంకా మరిన్ని చేయాలని న్యాయవాదులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి ప్రశాంత్ కుమార్, కృష్ణ ,రామ్ భీష్మ, చందు, రాజేష్, మరియు బాలసదన్ సిబ్బంది ప్రియదర్శిని, శారద, సాహితీ, నిర్మల, సునీత, తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శంకర్ ను సన్మానించిన.. రాగిరి మోహన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

మల్లాపూర్ అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రే శంకర్ మరియు కమిటీ సభ్యులను బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల పదవి కాలంలో దిగ్విజయంగా కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా మీరు చేపట్టే కార్యక్రమాలకు నా సాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకటరమణారెడ్డి, ఎర్రం శ్రీనివాసరెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, విష్ణు, అమరేందర్ రావు, నరేందర్, గణేష్, లక్ష్మణ్, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యపై మంత్రి సీతను కలిసిన రాష్ట్ర కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం




**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 31**

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వివిధ జిల్లాల నుండి జిల్లా నాయకులు మంత్రివర్యులు సీతక్కను కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సంఘం వివిధ సమస్యల మీద మరియు నిరవధిక సమ్మె చేపట్టినటువంటి దీక్షకు సంబంధించి అన్ని విషయాల మీద క్షుణంగా మాట్లాడి మరియు మన నాగర్ కర్నూల్ జిల్లా సిఆర్టి ల సమస్యల మీద ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ జిల్లా యూనియన్ తరపున మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది మాకు గత 20 సంవత్సరాలు నుండి రెన్యువల్ ఆర్డర్ కాపీ ఇండివిజువల్ గా ఇవ్వడం జరుగుతుంది అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా మాకు ఇండివిజల్ ఆర్డర్ కాపీ ఇప్పించగలరని కోరడం జరిగింది తక్షణమే స్పందించిన మంత్రివర్యులు మన డిటిడిఓ తో ఫోన్లో మాట్లాడి వీరి యొక్క సమస్యలను పరిష్కరించి ఇండివిజల్ ఆర్డర్ కాపీ ఇవ్వగలరని కోరడం జరిగింది తధానంతరం డిటిడిఓ స్పందించి ఇండివిజల్ ఆర్డర్ కాపీ ఇస్తాను అని చెప్పడం జరిగింది

# అక్రమ స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిఘా, గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 31**

మహబూబాద్ కలెక్టరేట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్ అధ్యక్షతన సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ , ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులను లేడీ అటెండెరు, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. పట్టణంలో ఉన్న (34) స్కానింగ్ సెంటర్లు ను కమిటీ సభ్యులు తరచుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి



నమోదు వివరాలను, తనిఖీ చేయాలని, స్కానింగ్ కు సంబంధించిన సేవల కోసం వచ్చిన వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ మధ్యన నేషనల్ ఇన్స్పెక్షన్ మానిటరింగ్ కమిటీ జిల్లాలో పర్యటించి వారు చేసిన సూచనల పైన కూడా చర్చించడం జరిగింది. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా, కళాజాతుల ద్వారా, పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, లతో ప్రచారం నిర్వహించాలని, అంగన్వాడి, ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, శాఖలు స్కానింగ్ సెంటర్లో, నిర్వహణ పై నిఘా పెట్టి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, కమిటీ సభ్యులు పీడియాట్రిషన్ డాక్టర్ జగదీశ్వర్, గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య స్రవంతి, సిడబ్ల్యు సి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, గవర్నమెంట్ ప్లీడరు నగేష్ కుమార్, సిడిపిఒ శిరీష, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకుడు కెవి రాజు, అరుణ్ కుమార్, మనోహర్ , పాల్గొన్నారు



## సీఎం కప్ పోటీల్లో రాణిస్తున్న కాజీపేట మైనార్టీ కళాశాల విద్యార్థులు

**కాజీపేట(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 31**

సీఎం కప్ పోటీల్లో భాగంగ నెట్ బాల్ క్రీడలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన కాజీపేట మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్కే మహిముద్,ఎండి అష్రఫ్ అలీ నీ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల శిరీష అభినందించారు,ఈ కార్యక్రమంలో కలశాల సిబ్బంది,ఫిజికల్ డైరెక్టర్ కాంబోజు రమేష్ పాల్గొన్నారు..

## బోర్డు నామినేటెడ్ పదవి తమకి కేటాయించాలి

### వచ్చే సాధారణ ఎన్నికలలో కంటోన్మెంట్ లో కాషాయ జెండా ఎగరవేస్తారు

### ఢిల్లీ పెద్దలకు వినతి పత్రాలను అందజేసిన భానుక నర్మద మల్లికార్జున్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 31:**



బిజెపి పార్టీని బూతు స్థాయి నుండి, నియోజకవర్గ వ్యాప్తంగా, పార్టీని సంస్థ గతంగా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నామని, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ గా తమకు అవకాశం ఇవ్వాలని, బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మదా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక నర్మదా మల్లికార్జున్ కేంద్ర పెద్దలను కోరారు. మంగళవారం బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు బాణాల శ్రీనివాస్ రెడ్డితో కలిసి వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గత మూడున్నర సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ గా ఒక్కరికే అవకాశం ఇవ్వడం సరైనది కాదు అని, పార్టీ కోసం కృషి చేస్తున్న తమకు నామినేటెడ్ మెంబర్ గా అవకాశం కల్పించాలని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భగవత్ కరాడ్, డాక్టర్ లక్ష్మణ్, ఎంపీ ఈటెల రాజేందర్ లను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. నామినేటెడ్ సభ్యుడిని మార్చి, కొత్తవారికి అవకాశం కల్పిస్తామని, సానుకూలంగా స్పందించారని తెలిపారు. బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే వారికి కచ్చితంగా ప్రతిఫలం దక్కుతుందని, భానుక నర్మద మల్లికార్జున్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత సాధారణ ఎన్నికలలో నియోజకవర్గంలోని 6వ వార్డు నుంచే అధిక మెజార్టీ వచ్చిందని, వచ్చే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవేసి, ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు.



## రైస్ డ్రైవర్స్ కు కనీస వేతనం అమలు చేయాలి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 31**

రైస్ మిల్ డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాట టి యు సి ఐ )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ ఏరియా పరిధిలోని గత ఆరు రోజులుగా రా రైస్ మిల్లు డ్రైవర్స్ వేతనాల పెంపు కోసం సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. యజమానుల పిలుపుతో నేడు తొరూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన చర్చలు విఫలమైన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రకాల ధరలు ఆకాశాన్నింటి కార్మికులు వారి కుటుంబాలు ఖర్చుల భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రా రైస్ మిల్ యజమానులు సానుకూలంగా ఆలోచించి పెంచాలని వేతనాలను పెంచాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ప్రతి కార్మికుడికి 26000 ఇవ్వాలని సామాజిక భద్రత కింద తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలి అండ్ మిల్లు డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు యాకయ్య ప్రధాన కార్యదర్శి బాలు కార్యవర్గ సభ్యులు శ్రీను వెంకన్న అనిల్ భాష శివ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జరిగిన డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 31**

పట్టణ కేంద్రంలోని రామచంద్ర నర్సింగ్ హాస్పిటల్ యజమాని లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్, స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి గత 35 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో కొనసాగుతూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వైద్య వృత్తికే వన్నె తేవడమే కాకుండా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్ గా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు భక్తి భావాన్ని పెంపొందిస్తూ తన వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతల సురేష్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో గల ప్రతిరోజు దినసరి కూలివృత్తి చేసుకునే వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. అంతేకాకుండా జడ్.పి.హెచ్.ఎస్ వెలికట్ట పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ వారు అవసరార్థులకు %ఽ% అన్నార్థులకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు బాగా చదివి



ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు , విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ...టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలిదే సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు %ఽ% గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %జూ% శ్రీను బాబు గారు గారు టీచర్స్ క్లబ్ వారు మా పాఠశాలకి మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, తోట రామయ్య, కాటం అనంతరెడ్డి ఆకుతోట అశోక్ స్వామి, నాల్లం శ్రీనివాస్ స్వామి, కందుకూరి హరి స్వామి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు